

## పైడితల్లి అమ్మవారిని

# దర్శించుకున్న ప్రముఖులు

విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో, విజయనగరం అక్టోబర్ 13: శ్రీ పైడితల్లి అమ్మవారి సినిమానోత్సవాలు విజయనగరం ఉత్సవాల్లో భాగంగా నగరాన్ని సందర్శించిన పలువురు ప్రముఖులు పైడితల్లి అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. ఉత్సవాలను ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడు అమ్మవారిని దర్శించుకున్నారు. స్పీకర్ కు ఆలయ ఈవో ప్రసాదరావు తదితరులు అమ్మవారిని తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని బహుకరించారు. స్పీకర్ వెంట రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శాసనసభ్యురాలు అదితి గజపతి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు ఆయనతోపాటు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. చీపురుపల్లి శాసనసభ్యులు ఇమిడి కళా వెంకట్రావు పైడితల్లి అమ్మవారిని ఆదివారం దర్శించారు. ఆలయ ఈవో ప్రసాదరావు ఆయనకు అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను బహూకరించారు.



## భక్తి శ్రద్ధలతో భవానీలు విజయవాడ పయనం

### ఆకట్టుకున్న నవ చండీ యాగం

2




# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

సోమవారం । 14 । అక్టోబర్ । 2024 పేజీలు: 4


# క్రీడాకారుల ద్వారానే ఆయా ప్రాంతాలకు గుర్తింపు

### క్రీడల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

### ఉత్సవ క్రీడా పోటీలను ప్రారంభించిన కేంద్రమంత్రి



విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో, విజయనగరం, అక్టోబర్ 13: చిన్న చిన్న దేశాలు సైతం క్రీడల ద్వారా ప్రపంచంలో ఎంతో గుర్తింపు పొందాయని కేంద్ర పౌర విమానం శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. విజయనగరం ఉత్సవాల్లో భాగంగా స్థానిక విజ్జీ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర స్థాయి ఇన్విటేషన్ పోటీలను మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ మన దేశ పేరు ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసే శక్తి క్రీడాకారులకే ఉందన్నారు. క్రీడల ద్వారా మన ప్రాంతానికి మన దేశానికి ఖ్యాతిని తీసుకురావడంతో పాటు క్రీడాకారులకు వ్యక్తిగత గుర్తింపు కూడా లభిస్తుందన్నారు. 40 ఏళ్ల క్రితం ఎంతో ముందు చూపుతో విజ్జీ స్టేడియంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను వినియోగించుకొని క్రీడల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసిక వికాసం కలుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలకు పట్ల ప్రోత్సహించాలని మంత్రి సూచించారు.

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విజ్జీ స్టేడియంలో అందుబాటులో ఉన్న వస్తువులను వినియోగించుకొని ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని క్రీడాకారులను కోరారు. ఏడ బస్సుల కల్పనకు ప్రభుత్వపరంగా అవసరమైన సహకారం అందించేందుకు తన వంతుగా కృషి చేస్తానని మంత్రి చెప్పారు. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా క్రీడ పోటీలు నిర్వహించడం ద్వారా ఈ ఉత్సవానికి పరిపూర్ణత చేకూరిందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు కలిసేట్టి అప్పలనాయుడు శాసనసభ్యురాలు అదితి గజపతి, జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయనగరం

# పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు

### ఆకట్టుకున్న మెగా ఈవెంట్

### అలరించిన జబర్దస్త్ కళాకారులు





విశాఖ ఉమ్మడి జిల్లాల బ్యూరో విజయనగరం, అక్టోబర్ 13 : విజయనగరం ఉత్సవాల్లో భాగంగా అయోధ్యా మైదానంలో మొదటిరోజు ఆదివారం రాత్రి నిర్వహించిన మెగా ఈవెంట్ ఆద్యంతమూ ఆకట్టుకుంది. విజయనగరానికి చెందిన ఇండియన్ ఐడల్ ఆర్కెస్ట్రా పవన్ సాయి బృందం ఆలపించిన పాటలు, గజల్ వినోద్ గజల్స్

..మిగతా 2లో



2

## డిసెంబరు 1న

# భీమిలి ఉత్సవ్

### ప్రతి ఏటా కోలాటం పోటీల నిర్వహణ

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



## ఘనంగా విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి...

అలరించాయి. కోల్ కతా నృత్య బృందం చేసిన డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. జబర్దస్త్ కళాకారులు హైపర్ ఆది, దొరబాబు, రైజింగ్ రాజు, మురళీధర్, గణపతి, అల్లరి అర్జున్, అప్పారావు, సరదా సత్తిపండు ప్రదర్శించిన స్కిట్స్ కడుపుబ్బా నవ్వించాయి. గాయకులు



సాహితీ చాగంటి, అర్జున్ కౌండిన్య, సాయి చరణ్, దామిని తదితరుల పాటలు, ఆర్కెస్ట్రా ఉర్రూతలూగించాయి. మృదుల యాంకరింగ్ ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, గొండు శంకర్, ఇతర ప్రముఖులు, అధికారులు కుటుంబ సభ్యులతో పాటు పాల్గొన్నారు. కళాకారులను అభినందించారు. వేదిక ఇన్చార్జి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. బాలాజి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## దసరా తిరుగు ప్రయాణానికి సమర్థవంతమైన ఆర్టీసీ బస్సులు ఏర్పాటు

### విశాఖ డిప్యూటీ సీఎమ్ బి. అప్పలనాయుడు

మధురవాడ అక్టోబర్ 14 మనం న్యూస్ : విజయదశమి తిరుగు ప్రయాణానికి ప్రయాణీకులకు మరింత కండిషన్డ్ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ విశాఖ డిప్యూటీ సీఎమ్ బి. అప్పలనాయుడు చెప్పారు. ఆదివారం మధురవాడ డిపోలో గేట్ మీటింగ్లో ఆయన డిపో మేనేజర్ పీబీఎమ్మే రాజుతో కలసి మాట్లాడారు. మరింత కండిషన్లో ఉన్న బస్సులు ఏర్పాటు చేయాలని గ్యారేజీ సూపర్ వైజర్లు, ట్రాఫిక్ స్టాఫ్ ఇతర సిబ్బంది సూచించారు. ప్రయాణీకులకు సోమవారం నుంచి మరింత సౌకర్యవంతమైన, సుఖ వంతమైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ సేవలను అంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబరు 1న భీమిలి ఉత్సవ్

### ప్రతి ఏటా కోలాటం పోటీల నిర్వహణ

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, అక్టోబర్ 13, మనం న్యూస్: భీమిలి ఉత్సవ్ ను డిసెంబర్ 1 వ తేదీన ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. గంటా నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన కోలాటం పోటీల విజేతలకు శనివారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా భీమిలి ఉత్సవ్ జరిపిస్తామని చెప్పారు. కళాకారులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించే అవకాశం కల్పిస్తామన్నారు. పండుగ వాతావరణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విశాఖ ఉత్సవ్, భీమిలి ఉత్సవ్ లను గత వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. గ్రామీణ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రతి ఏటా కోలాటం పోటీలను నిర్వహిస్తామని వెల్లడించారు.





రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన ఈ పోటీల్లో నియోజకవర్గంలోని భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల నుంచి 60 కోలాటం బృందాలు పాల్గొన్నాయని పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ



భీమిలిలో నిర్వహించిన కోలాటం పోటీలు తనసెంతో ఆకట్టుకున్నాయని, తాను కూడా గాజువాకలో ఈ పోటీలను నిర్వహిస్తానని ప్రకటించారు. సీనియర్స్ విభాగంలో చిప్పాడ (భీమిలి), గెద్దపేట (పద్మనాభం), ముచ్చర్ల (ఆనందపురం)లకు, జూనియర్స్ విభాగంలో పాంద్రంగి (పద్మనాభం), యాత కుమ్మరపాలెం (భీమిలి), చందక (ఆనందపురం)లకు ట్రోఫీలతో పాటు వరుసగా రూ.50,116, రూ.25,116, రూ.15,116 నగదు బహుమతులు గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు తదితరులు అందించారు. ప్రతిభ కనబరిచిన గొట్టిపల్లి (ఆనందపురం) కోలాటం బృందానికి రూ.10,116 నగదు బహుమతి ఇచ్చారు. భీమిలి ఈ.ఓ.ఆర్.డి. రమేష్ నాయుడు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో భీమిలి ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, యువ నాయకుడు గంటా రవితేజ, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, భీమిలి పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, జనసేన భీమిలి ఇంచార్జీ పంచకర్ల సందీప్, బీజేపీ ఇంచార్జీ కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో భవానీలు విజయవాడ పయనం

### ఆకట్టుకున్న నవ చండీ యాగం



చింతూరు, మనం న్యూస్ అక్టోబర్ 12: చింతూరులో దసరా శరన్నవరాత్రులు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు భక్తులు శ్రద్ధతో నిర్వహించిన నవచండీయాగం విజయవంతంగా పూర్ణాహుతితో ముగిసింది. మహాగణపతి, దుర్గ, సరస్వతి, మహాలక్ష్మి దేవతలకు ఈ యాగం అంకితం చేయబడింది. ఆలయ ప్రధాన పూజారి కలగా ప్రసాద్ శర్మ యాగ విశిష్టతను వివరించారు, "ఈ యాగం గ్రామాభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, శాంతి కోసం నిర్వహించబడింది" అని తెలియజేశారు.

దసరా ఉత్సవాల సమయంలో చింతూరు భవానీలు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో విజయవాడ ఇంద్రకీలాద్రి క్షేత్రానికి పయనమయ్యారు. గత 21 రోజులుగా భవానీ దీక్షలు చేసిన భవానీలు, దుర్గ భవాని మాల ధరించి, ఈరోజు పూజా కార్యక్రమాలతో దీక్ష విరమించారు. గురుస్వామి బాలాజీ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. భవానీలు గురుస్వామి ఆశీర్వాదాలను పొందారు, పూజల అనంతరం విజయవాడ క్షేత్రానికి వెళ్లేందుకు సన్నాహాలు చేశారు.

### జమ్మి చెట్టు పూజా కార్యక్రమం

మంగళ వాయిద్యాల నడుమ జమ్మి చెట్టు పూజా కార్యక్రమం కు అమ్మవారి దివ్య రధా వాహనాలు పై కూర్చుని చింతూరు వీధులు తిరుగుతూ జమ్మి ప్రాంగణానికి చేరుకొని, పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత భక్తులు గ్రామ పెద్దలు అమ్మవారి ఊరేగింపులో వందల సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ దసరా ఉత్సవాలు చింతూరులో అద్భుతం అనే విధంగా ఉత్సవాలు జరిపిన కమిటీ వారికి గుడి ప్రధాన పూజారి కలగా ప్రసాద్ శర్మ కి మహా చండీయాగ పారాయణులు ఆచార్యులు కోటా చైతన్య కృష్ణ శర్మ కి చింతూరు భక్త జనం ధన్యవాదాలు తెలియజేశారు

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

## శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న హజరత్ ముక్తియార్ అలీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.డి అహ్మద్



భీమునిపట్నం, అక్టోబర్ 13, మనం న్యూస్: ఉరుకులు పరుగుల జీవనంలో ఒత్తిడికి గురవుతున్న ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాల్సిన అవసరం ఉందని హజరత్ ముక్తియార్ అలీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం.డి అహ్మద్అన్నారు. మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములను పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో కొలువుతీరిన అమ్మవారిని శనివారం సాయంత్రం ఆయన దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, బంగారు లక్ష్మీ దంపతులు మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ అమ్మవారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేసి ఎం.డి అహ్మద్ ను శాలువతో సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా అమ్మవారి శరన్నవరాత్రుల మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అందరిని ఆధ్యాత్మిక మార్గం వైపు నడిపిస్తున్న విజయ దుర్గాదేవి ఆలయ ధర్మకర్తల సేవలు గొప్పవన్నారు. లోక కళ్యాణార్థం అమ్మవారి మహోత్సవాలను ఎంతో చక్కగా నిర్వహిస్తున్న బంగారు కుటుంబీకులను కొనియాడారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండల సభ్యులు బంగారు ప్రకాశ్, బంగారు అశోక్ కుమార్, బంగారు ఝాన్సీ, తెంటు మాధవి, వట్టికుల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్‌జిఎస్‌లో దసరా వేడుకలు

విశాఖపట్నం, అక్టోబర్ 13 మనం న్యూస్ : విశాఖపట్నం ఆటో నగర్ పారిశ్రామిక ప్రాంతం లో యస్ జీ స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో దసరా వేడుకలు జరిగాయి. దుర్గా మాత పూజలు అంగరంగ వైభవంగా యాజమాన్యం సహకారంతో బ్రాంచ్ మేనేజర్ హయగ్రీవ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పండితుల వేదమంత్రచ్చోరణలతో సాంప్రదాయ బద్ధంగా, ఆనందోత్సవాల నడుమ అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హయగ్రీవ రావు, రామారావు, గణేష్, శ్రీ వాత్సవ, శ్రీనివాస్, భ్రుషణ్, తిలక్, ఆనంద్, కరీమ్, నాయుడు, రామ్ కుమార్, రాధాకృష్ణ, రమణాజీ, నరేష్, గౌరవ్, రాజు, రమేష్, ప్రేమేష్, లేబ్ స్వురయ్య, ఉద్యోగులు, ఇతర సహచర సిబ్బంది, పాల్గొని విజయ దుర్గ మాత ఆశీస్సులు, తీర్దప్రసాదాలు స్వీకరించారు. యాజమాన్యం అందరికి దసరా శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు, పండ్లు, అందరికి అందజేశారు. ప్రేమేష్ అనే ఉద్యోగి తన సర్వీస్ 5 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, మేనేజ్‌మెంట్ తరుపున హయగ్రీవ రావు సన్మానించారు. అభినందన పత్రం ఉద్యోగుల సమక్షంలో అందజేసి, అందరూ ప్రేమేష్ కి అభినందనలు తెలియజేసారు.

# నేటి రాజకీయాల్లో యువతదే ప్రధాన భూమిక

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, అక్టోబర్ 13, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి వెన్నంటి నడుస్తూ, పార్టీ అభివృద్ధికి విశిష్ట సేవలందించడంలో యువత ప్రధానపాత్ర పోషిస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి దౌలపల్లి హరీష్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి యువత వెన్నెముకగా ఉంటుందని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు చేయడంలో కీలకంగా ఉన్నారని అన్నారు. యువతకు టిడిపి అండగా ఉంటుందని, కూటమి ప్రభుత్వంలో అందరికి సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న హరీష్ కుటుంబ సమేతంగా మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, ఇంకా భవిష్యత్తులో ఎన్నో పదవులు పొంది అంచెలంచెలుగా ఎదగాలని గంటా నూకరాజు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, వాడమొదలు సత్యారావు, జలగడుగుల మురళి, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, కందుల సుందర్ రావు, రాజగిరి రమణ, కాసరపు ఎల్లాజీ, శంకర్, అన్వార్, అప్పికొండ నరసింగ్ రావు మట్టా దాసు, జగన్నాదం, వెంకటరావు రామస్వామి పి విజయ్ చింతకాయల అశోక్, మూర్తి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

## జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి



విశాఖపట్నం, అక్టోబర్ 13: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం” 2024 అక్టోబరు 14 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.

నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 14 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

# సోయం శంకర్ బాబుకు తెలుగుదేశం నాయకులు జమాల్ ఖాన్ ఆర్థిక సాయం

చింతూరు ,మనం న్యూస్ అక్టోబర్ 13: ప్రమాదానికి గురైన గిరిజన యువకుడు సోయం శంకర్ బాబు, ఆరు నెలలుగా మంచంపై జీవిస్తున్నాడు. కుటుంబం పోషణ భారంతో కష్టాల్లో ఉన్న సమయంలో, ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ వారిని ఆదుకునేందుకు ముందుకొచ్చాడు. శంకర్ బాబు పరిస్థితిని తెలుసుకున్న జమాల్ ఖాన్, ఆర్థిక సహాయం జెకేసి ట్రస్ట్ ద్వారా అందజేశారు. అలాగే, మ ఆయుర్వేదం ద్వారా నడవగలగే స్థితికి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయుర్వేదంలో నయం కాని జబ్బు అంటూ లేదని త్వరలోనే మీరు మంచిగా నడవగలుగుతారని జమాల్ ఖాన్ ఆకాంక్షించారు.



## నేడు రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, అక్టోబర్ 13, మనం న్యూస్: 11 కె.వి పాలిటెక్నిక్ ఫీడర్ లైన్ లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట, ఇతర మరమ్మత్తులు అత్యవసర పరిస్థితుల నిమిత్తము నేరెళ్లవలస, ఎగువపేట, బోయవీధి, ఎస్ ఓ ఎస్ తదితర ప్రాంతాలలో 14, 15 తేదీ లలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ నిలుపుదల చేయబడునని పోలాకి .శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం ఒక ప్రకటన లో తెలియచేసారు. 3వ వార్డ్ పరిదిలో గల జీవీఎంసీ కమిషనర్ ఆఫీసు, ఎమ్మార్వో ఆఫీసు, ఎండిఓ ఆఫీసులకు, ప్రభుత్వ సంస్థలకు తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అంతరాయం వుండదని తెలియచేసారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## విజయదశమి వేడుకల్లో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**ధూళి రఘు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**

విశాఖపట్నం అక్టోబర్ 13 మనం న్యూస్: తూర్పు నియోజకవర్గ పరిధిలో 12వ వార్డు , పెదగదిలి ప్రాంతంలో ధూళి రఘు బ్రదర్స్ ఆధ్వర్యంలో గత 20సంవత్సరాలుగా విజయ దుర్గా దేవి శరన్నవరాత్రులు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దుర్గాదేవి వేడుకల్లో భాగంగా జనసేన పార్టీ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జిల్లా జనసేన పార్టీ నగర అధ్యక్షులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణా యువజన సేవ సంఘ సభ్యులు ఆయనను సాలువాతో సేకరించి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు , జనసేన పార్టీ యువజన విభాగం నాయకులు ధూళి రఘు ,స్థానిక టీడీపీ, బిజెపి, జన సేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమంతోనే యాజమాన్యం అభివృద్ధి

**సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్. ధనుంజయ్ఇం**

**ఇంటి సామాగ్రి, నిత్యావసరాల పంపిణీ చేసిన శ్రీ రావులమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు**



కె.కోటపాడు, అక్టోబర్13: కార్మికుల సంక్షేమమే తన సంక్షేమంగా భావించిన శ్రీ రావలమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు కన్నూరు సూర్యనారాయణ స్ఫూర్తినీయులని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్. ధనుంజయ్ అన్నారు. ఏటలాగే ఈ సంవత్సరం కూడా దసరా పండగ సందర్భంగా తనతో పని చేస్తున్న సుమారు 80 మంది కార్మికులకు తన సొంత సొమ్ము



సుమారు మూడు లక్షల రూపాయలతో గృహోపకరణాలైన స్టీల్, సిల్వర్ పాత్రలు, పల్లేలు,వస్త్రాలు, స్వీట్స్, ఆహారం ప్యాకెట్లను ఎస్సై ధనుంజయ చేతుల మీదుగా సూర్యనారాయణ పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ క్రమశిక్షణతో పనిచేస్తున్న కార్మికులు భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలన్నారు. కార్మికులకు ఏటా వస్తు వితరణ చేస్తున్న సూర్యనారాయణను ఈ సందర్భంగా ఎస్సై ధనుంజయ్ ప్రశంసించారు. శ్రీ సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో సూర్యనారాయణకున్న మంచి పేరుకు నిబద్ధతగల మీ లాంటి కార్మికులు,నాణ్యత గల మీపనితనమే అని అన్నారు. శ్రీ సత్య సాయి భజన మండళ్ల మండల కన్వీనర్ కన్నూరు అప్పలనాయుడు మాట్లాడుతూ సుమారు 20 ఏళ్లుగా సూర్యనారాయణ తన తోటి కార్మికుల సంక్షేమం, భద్రత కోసం ఏటా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోని వెంకటరావు, బండారు ఈశ్వరరావు,కశిరెడ్డి అప్పారావు, బండారు ఎర్రిబాబు,కశిరెడ్డి అప్పారావు,కళ్లెంపూడి దేముడుబాబు, కూండ్రపు శ్రీను, చుక్క దేముళ్ళు, గోగాడ దేముళ్ళు, చుక్క పవన్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ విజేతలకు బహుమతులు

**అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**




విశాఖపట్నం అక్టోబర్ 13 మనం న్యూస్: గత నాలుగు రోజులుగా జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ చాంపియన్షిప్ పోటీలు శివాజీ పార్క్ లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ముగింపు సందర్భంగా ఈరోజు విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు , దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ శరీర దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి, ఆరోగ్యం కొరకు , ఉన్నత భవిష్యత్ కొరకు క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. చిన్న నాటి నుండి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. 17 సంవత్సరాల బాలికల విభాగంలో గోల్డ్ మెడల్ అన్మిష, సిల్వర్ లాస్య గెలుపొందగా, బాలురు విభాగంలో హరి , సిల్వర్ వేణు వర్ధన్ గెలుపొందారు. అదేవిధంగా 11నుంచి 14 సంవత్సరాల విభాగంలో గోల్డ్ వైనవి , సిల్వర్ సమీక్ష, బ్రాంజ్ శరణ్య గెలుపొందారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ రవిచంద్ర, సెక్రటరీ శీలం లక్ష్మణ్ , జనసేన పార్టీ శ్రేణులు శివ ప్రసాద్ రెడ్డి , శ్రీనివాస్ పట్నాయక్, జగన్ ,రమణ రెడ్డి, బ్యాంకు శ్రీను, మద్దాల భాను, కాయిత మూర్తి, కండిపిల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

# మద్యం షాపుల వేలం ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

**ఉదయం 8.00 గంటల నుంచే ఉడా చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహణ**

**150 షాపులకు గాను 4139 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ వెల్లడి**

విశాఖ క్రైమ్ బ్యూరో, అక్టోబర్ 13 మనం న్యూస్:- మద్యం వేలం ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పక్కగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులతో కలిసి స్థానిక ఉడా చిల్డ్రన్ ఎరీనాలో జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం ఆయన పరిశీలించారు. దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో ఆశావహులు కూడా ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని దానికి తగ్గ చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌంటర్లు ఎక్కువ ఉండేలా చూసుకోవాలని, వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని






అధికారులకు చెప్పారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను నిర్వహించామని జిల్లాలో ఉన్న 150 దుకాణాలకు గాను ఇప్పటి వరకు 4139 దరఖాస్తులు వచ్చాయని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ మేరకు తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలని, సరిపడా సిబ్బందిని అందుబాటు లో ఉంచుకోవాలని ఉదయం 8.00 గంటల నుంచే ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. ప్రక్రియ సజావుగా, సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులూ రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఇతర వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.